# భయపడినవాడు

ఉదయమే ఊరంతా పాకింది. ద్వార ద్వారానికి చాటింపు జరిగింది ఒక్కొక్కరే వచ్చి వెళ్ళిపోతున్నారు. వస్తున్నవారు ఆశ్చర్యపడుతున్నా వెళ్ళిపోతున్న వారు ఏమీ లేదంటున్నారు. ఏమీ కాదంటున్నారు ఇదేమీ కొత్త కాదంటున్నారు పరవా లేదంటున్నారు భయం లేదంటున్నారు నానా మాటలు వెలువడుతున్నాయి వెళ్ళిపోయేవారు వెళ్తున్నా వున్నవాళ్లు హడావుడి పడుతున్నారు. ఏది ఏమైనా మందో మాకో పెట్టాలంటున్నారు. మంత్రమో, తంత్రమో వేయాలంటున్నారు వైద్యుడికో, డాక్టరుకో చూపించాలంటున్నారు

అసలు విషయం. బతుకు మీద ఎంతో ఆశ పెట్టుకుని జీవితాన్ని అగ్గిపెట్టెలో దాచేసుకుని తడిసిన అగ్గిపుల్లలా కాలాన్ని వెళ్లబుచ్చుతున్నాడు దాము తన మీద తనకే నమ్మకం లేనివాడు పిరికితనంతోపాటు చాదస్తం చోటు చేసుకుంది ఆయనలో పిసినారి తనంతోపాటు దీనత్వం చోటు చేసుకుంది ఆయనలో. ఇన్ని గుణాలు కలిగిన వాడు దాము వీడిని ముద్దుగా దాము అని అంటారు అసలు పేరు దామోదర్ పై చదువును మధ్యలో ఆపేసి, పెళ్ళి చేసుకున్నాడు. ఉద్యోగానికి తిరిగి తిరిగి నిరుద్యోగిగానే వెళ్ళగక్కుతూ పిల్లల్ని కూడా కనేసాడు. ఇప్పుడు ఒక కుటుంబీకుడయ్యాడు సొంత వ్యాపారంతో భార్యా పిల్లల్ని పోషిస్తున్నాడు

ఇది ఇలా వుండగా ఒకరోజు ఉదయం ఈ వార్త పొగలా ఊరంతా ముసురుకు పోయింది

ఉదయం ఎప్పటిలానే లేచి సంధ్యావందనాలు చేసుకున్నాక. ఇష్టదైవాన్ని ప్రార్థించుకున్నాక, ఊయల్లో ఏడుస్తున్న పిల్లవాడిని జోకొట్టాక, తన భార్య తెచ్చిన కాఫీ తాగేక, తను ఉదయంపూట పనిచేసే ఏ పనిముట్టు తీద్దామనో,

కందుకూరి శ్రీరాములు

తన తాత కట్టించిన ఇక కాసేపైతే కూలగలదన్న తనింటి చూరులో ఆనాడు ప్రారంభించే పనికి దాంతో మొదలు పెట్టాలనో, చూరులో మోచేతి వరకు పెట్టి వెతుకులాడటం మొదలెట్టాడు. వెతుకుతూనే వున్నాడు తను వెతకబోయే వస్తువు దొరకలేదు గాని, ఏదో కరిచినట్టు అనిపించింది వెంటనే చేయి లాగాడు. చేతికి రెండు గాట్లు పడ్డాయి, రక్తం కారుతుంది ఇందులో వున్న ఇనుప మువ్వలు కాటేలు గుచ్చుకున్నాయనుకున్నాడు కానీ గాట్లు వేసినట్టుంటే కొంచెం భయ పడ్డాడు. భార్యను కేకేసాడు భార్య చూసి ఏమీ కాదంది ఇంటి పక్కవాళ్ళను పిలిచాడు వచ్చారు, ఏమైందని అడుగగా ఆ గోడను తన చేయిని చూయించాడు దాము భయపడిపోతున్నాడు మాటలు పెగలటం లేవు ఆనోట ఆనోట పాకి ఊరంతా కదిలివస్తున్నారు ఏమీ లేదంటున్నారు ఏదో పురుగు కరిచిందం టున్నారు బల్లి కరిచిందంటున్నారు అవును గోడ చూరులో బల్లే వుంటుం దంటున్నారు "అమ్మో!" ఈ బల్లి సామాన్యమైంది కాదు కరిస్తే ఆరగ దంటున్నారు మంత్రాలు పనికి రావంటున్నారు ఏ మందూ పనిచేయదంటు న్నారు

ఇదంతా వింటున్న దాముకు మాత్రం ఈ లోకం నుండి వెళ్ళిపోతున్న ట్టుంది యమభటులు పిలుస్తున్నట్టుంది పిచ్చిగా చూస్తున్నాడు. అప్పుడప్పుడు కేకలేస్తున్నాడు కానీ. అక్కడున్న వాళ్ళకు యెవ్వరికీ చీమ కుట్టినట్టయినా లేదు. పైగా "వట్టి పిరికినాయాలు, వీడిలాగే మొరుగుతుంటాడులే" అని చల్లగా డబు కుంటున్నారు.

దాము మాత్రం పిచ్చికుక్కలా అటూఇటూ తిరుగుతున్నాడు తన బతుకు సంతా జుట్టుపట్టుకొని లాక్కుంటున్నాడు దాదాపు రెండుగంటలు ఇలా గడి చాయి. అప్పుడు మొదలెట్టాడు వాడు నాకు కళ్ళు తిరుగుతున్నాయనీ, వాంతై నట్టౌతుందనీ, అప్పటికి గాని రూఢీగా చుట్టుపక్కల వారు ఇక చూస్తే లాభం లేదనుకొని దాము అనుయాయులు కొంతమంది పొరుగూరిలో ఉన్న డాక్టర్ వద్దకు తీసుకెళ్ళారు డాక్టర్‌కు కథంతా చెప్పారు అప్పటికే వాడికి నోటిమాట బందై కనుసైగల్తో ఒక్కసారి డాక్టర్‌కేసి "చేతులెత్తి దణ్ణం పెట్టాను" అన్నట్టుగా చూసాడు అది ప్రాణం పోసినా ప్రాణం తీసినా నీదే భారం అన్నట్టుగా వుంది. ప్రయత్నం చేస్తానన్నట్టుగా తలూపాడు డాక్టర్ "నా చేతిలో వున్నంతవరకు నేను

చేస్తా ఆ మీదట భగవంతుని దయ" అని ఒకమాట పడేసి తన ప్రథమ చికిత్స మొదలెట్టాడు ఇంజక్షన్ ఇచ్చాడు లాభం లేదనుకుని గ్లూకోస్ ఎక్కించాడు దాము గుండె మాత్రం డాక్టర్ చెవిలో "లబ్‌డబ్" మంటుంది ఒక్కొక్క కొట్టు పంచొప్పుతుంది పడక మీద శవంలా పడుకున్నాడు దాము. దాదాపు పది హేను నిమిషాలు గడిచాయి ఇంకా సేపైతే కళ్లు తెరవ్వొచ్చు అన్న డాక్టర్ మాట లకు చూస్తున్న మొహాల్లో సంతోషం తొణికిసలాడింది.

గాసీ, కఫ అడ్డం తిరిగింది డాక్టర చెవిలో దాము గుండె కొట్టుకోవడం ఆగింది డాక్టర్ దాము చేతిలోని నాడిని పరీక్షగా చూసాడు. ఎక్కడా కొట్టు కుంటున్నట్టు జాడ లేదు నెమ్మదిగా చేయి క్రిందికి జార్చాడు. "అయాం వెరీ సారి నా ప్రయత్నమంతా నేను చేసాను దేవుడికి దయలేదు" అని మెల్లగా అక్కడ్నుంచి కదిలాడు డాక్టర్ అందాక సంతోషంతో పొంగిపోయిన వారి కళ్ళ ఊటల్లోంచి చిరు లాశయాలు ఉప్పొంగాయి. ఏదిఏమైనా ఇక దాము మనకు లేడని ఒకరి మొఖాలు ఒకరు చూసుకుని చిత్తరపోయి, ఉన్నపళంగా శవాన్ని ఇంటికి తెచ్చారు

ఉదయం ఒక్కొక్కరు చూసి వెళ్ళిపోయినవారే కాకుండా తండోపతండా లుగా వచ్చి శవం చుట్టు మూగారు ఎట్టకేలకు వాళ్ళంతా కలిసి శవానికి దహన సంస్కారం చేసారు తిరిగి ఇంటిముఖం పట్టాక వాళ్ళంతా దాము ఇంటిగోడ చూరులో ఏముందో చూద్దామని తవ్వగా అలాగే తోకమీద నిలబడి బుసలు కొడుతున్న నాగుపాము కనిపించింది పామును చావబాదారు చావలేదు. ఆశ్చర్య మేసింది పరీక్షగా చూసిన మీదట తెలిసింది విచ్చుకపోయిన పడగ ఇనుపతీగలు పరిశీలించి చూస్తే, అది నిజమైన పాము కాదు స్ప్రింగ్ పాము.

ం ం ం

స్ప్రింగ్ పాము ఈ వ్యవస్థకు ప్రతీక అది కదులుతూ ప్రాణమున్నట్లు నటిస్తుంది బుస కొట్టదు కాని కొట్టినట్టు నటిస్తుంది కరవదు కాని కరిచినట్టు నటిస్తుంది దానికి యెదురు నిలబడితే చాలు అది చచ్చినట్టే లెక్క. ★